# కథావేదిక


**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం**
**కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

“ఆనందం అనేది రెలెటివ్ టర్మ్. అది వయసును బట్టి, మనసునుబట్టి, మనిషిని బట్టి ఒకరినుండి మరొకరికి మారిపోతుంది. పద్దెనిమిదేళ్ల వయసులో ‘ప్రేమించడం’ ఆనందం కలిగించొచ్చు. ముప్ఫై రెండేళ్ల వయసులో కుటుంబ జీవితం ఆనందం కలిగించవచ్చు. అరవైఏళ్ల వయసులో అనుభవాల్ని నెమరువేసుకోవడం ఆనందం కలిగించవచ్చు.”

నవ్వొచ్చింది నాకు.

గుడిలో కూర్చుని- మనుషుల ‘ఆనందం’ ఏవయసులో ఏ విషయంలో ఉంటుందో ఎనలైజ్ చేస్తున్నందుకు.

## (అ)నైతికం



**- సడ్డా సుబ్బారెడ్డి**

ఎదురుగా చూశాను- కోదండరాముడు సీతను వివాహమాడుతున్న విగ్రహం.

రాముడు అడవికి వెళ్లడం.. రావణుడు సీతను అపహరించడం.. జటాయువు.. రామరావణ యుద్ధం.. సీత అగ్నిపరీక్ష.. ఒక్కసారి కళ్లముందు మెదిలాయి. నిజం చెబుతున్నాను ఈ దేవుళ్లమీద భక్తిమీదా నాకంత నమ్మకంలేదు. భక్తి అనేది మనసులో ఉండాలి. అది చేతులు జోడించి దణ్ణం పెట్టే విధానంలోనూ, భక్తి ఉన్నట్టు తలవంచుకుని కూర్చునే విధానంలోనూ లేదు. నిజంగా అసలు మనలో భక్తి అనేది ఉంటే దాన్ని గుడిలో విగ్రహాలముందూ, దారిలో వెళుతూ వెళుతూ దేవుడి ఫోటో కనిపిస్తే దానిముందూ ప్రదర్శించుకోవాల్సిన అవసరంలేదు.

మరి దేవుడి మీద నమ్మకం లేనపుడు గుడికి రావడం దేనికనా? మీ సందేహం. ఎందుకంటే.. గుడిలో ఆ మండపాలూ, విశాలమైన ఆవరణ, దూరంగా మైకునించి నిదానంగా వచ్చే ఓంకారనాదం, చరిత్ర చెప్పే శిల్పాలూ, శిల్పుల నైపుణ్యం, మన నాగరికతా.. వీటన్నిటినీ మించి పసుపు, కుంకుమ.. వాటి నుండి వచ్చే పవిత్రమైన వాసన నాకు ఒకరకమైన ఉద్వేగాన్ని, మానసిక ప్రశాంతతనిస్తాయి.

ఎక్కడ మానసిక ప్రశాంతత ఉంటుందో అక్కడ దేవుడు ఉన్నట్టే. దానికోసమే మేమూ గుడికి వచ్చేది అని మీరు వాదించబోతున్నారా? దేవుడి గుడికి రావడానికి పరమార్థం అందరికీ అదే అయిన పక్షంలో నేనూ దేవుణ్ణి నమ్ముతాను. అయితే- చేతులెత్తి నమస్కరించడాలూ, పొర్లుడు దండాలు పెట్టడాలూ, నువ్వునాకు ఫలానా పని చేసిపెడితే నేను నీకు తలనీలాలు సమర్పిస్తా..నని మొక్కుకోవడాలూ.. చెయ్యను. ‘దేవుడు’ అనే భావాన్ని మనసులోనే ఉంచుకుంటాను.

ముందు మనల్ని, మన సామర్థ్యాల్నీ మనం నమ్ముకుని మన కర్తవ్యం మనం నిర్వహిస్తూపోతుంటే.. దేవుడి అవసరం లేదని నా ఉద్దేశ్యం.

దూరంగా ఏదో కలకలంగా ఉంటే అటు తలతిప్పి



## సంతకం

ఏక్సిడెంటు అయి హాస్పిటల్‌లో వున్న తన ప్రియుడ్ని చూడ్డానికొచ్చిన ఒక అమ్మాయి, డాక్టర్‌తో ''డాక్టర్! ప్లాస్టర్ ఎప్పుడు తీస్తారు? అతని చేతికేం ప్రమాదం లేదుగా?''

డాక్టర్: చేతికేం ఢోకాలేదు. కానీ ప్లాస్టర్ తీయడానికి టైం పడుతుంది. ఎందుకు?

అమ్మాయి: ఏం లేదు. అతను చెక్కులు సంతకం చెయ్యడానికి ఇంకెంత టైము పడుతుందోనని.

## మాట

ఒక ఇల్లాలితో ముష్టివాడు: మీ ఇంట్లో రోజూ ఎవరు వంట చేస్తారమ్మగోరూ?

ఇల్లాలు: నీకెందుకూ?

ముష్టివాడు: మీకు చేతకాకపోతే మీ ఆయనచేత చేయించొచ్చుకదా. రోజూ మీ వంటలు తినలేక ఛస్తున్నాను.

## పెళ్లి

టీచర్: ''ఒరేయ్ రాము! నిన్నెందుకురా స్కూలుకి డుమ్మాకొట్టావు?''

రాము: ''మా అన్నయ్య పెళ్ళిసార్!''


టీచర్: ''ఆహా! ఎవరితో?''

రాము: ''ఒక అమ్మాయితో!''

టీచర్: ''తిన్నగా చెప్పరా! అమ్మాయితోకాక అబ్బాయితో అవుతుందా?''

రాము: ''ఎందుకవ్వదు? మా అక్కకి ఒక అబ్బాయితోనే పెళ్ళయింది.''

- సింధు (హైద్రాబాద్)




చూశాను. పిల్లలు, ఆడవాళ్లు, మగవాళ్లు, ముసలివాళ్లు అందరూ గుంపులు గుంపులుగా వస్తున్నారు.

ఇంతలో ఒకావిడ గుడిచుట్టూ పరిగెత్తినట్టు నడుస్తుంది.

మూడుసార్లు అలా పరిగెత్తి గుడిద్వారం ముందు నిలబడి క్షణంసేపు దణ్ణం పెట్టుకుని పక్కనే ఇంకో చిన్నగుడి ఉంటే దానిదగ్గరకెళ్లింది.

మొదట్లో అర్థంకాలేదు. తర్వాత అర్థమయింది– 'అది పరిగెత్తడంకాదు. గుడి చుట్టూ ప్రదక్షిణాలు చెయ్యడమని' గుడిచుట్టూ ప్రదక్షిణాలు చెయ్యడం అలాగేనా? అంతగా టైంలేకపోతే గుడికి రావడం దేనికి? అలా పరిగెత్తడం దేనికి? ఆమె గుడిలో ఉన్న ఆ కొంచెంసేపు నిజంగా దేవుడి గురించి ఎంతసేపు ఆలోచించిందో తొందరగా బయటికెళ్లాలన్న ఆలోచన ఎంతసేపు వచ్చిందో ఎవరైనా మనసులోకి చూసి చెప్పగలిగితే బావుణ్ను.

నాకు కొద్దిదూరంలో ఒకవైపు ముసలివాళ్లు కూర్చున్నారు.

ఇంకోవైపు ఆడవాళ్లు కూర్చున్నారు.

దూరం నుంచి ఎవరో అమ్మాయి నవ్వుతూ వస్తోంది నావైపే చూస్తూ. దగ్గరగా వచ్చాక తెల్సింది– ఆ అమ్మాయెవరో. నాగదికి రెండిళ్ల అవతలి ఇల్లే వాళ్లది. తను పదవతరగతి చదువుతుంది. రోజూ నేను ఆఫీసుకి వెళ్లేటపుడూ, తిరిగి వచ్చేటపుడూ తనూ పుస్తకాల బ్యాగు వీపుకు తగిలించుకుని తన ఫ్రెండ్స్‌తో కనిపిస్తుంటుంది. నేనెవరో తనకి తెలుసు. తనెవరో నాకూ తెలుసుకానీ మేమిద్దరం ఇంతవరకూ మాట్లాడుకోలేదు. ఇంతవరకూ కనీసం నన్నుచూసి నవ్వనైనా లేదు.

కానీ ఇవాళ నవ్వుతోంది. తన పక్కన ఎవరూ లేరు కాబట్టి ధైర్యంగా నన్ను పరిచయం చేసుకోవచ్చుననా? అంటే ఎవరూ చూడకపోతే, చూడటానికి అవకాశంలేదని తెల్సితే ఆడాళ్లకి మగాళ్లతో మాట్లాడటానికిగానీ, వాళ్లతో స్నేహం చేయడానికిగానీ అభ్యంతరం లేదన్నమాట. అయినా అదికాదు నేనాలోచించేది.

పదహారేళ్ల అమ్మాయి ఒంటరిగాఉన్న ఇరవై ఏడేళ్ల అబ్బాయిని చూసి 'అదోరకమైన' నవ్వు తెచ్చుకుందంటే... అలా ఆలోచింపగలిగే మనస్తత్వాన్ని వాళ్లకిస్తున్న ప్రస్తుత పరిస్థితుల గురించి.

ఆలోచనల నుండి తేరుకుని దగ్గరగా వచ్చిన ఆమె వైపు మళ్లీ చూశాను. తనింకా నావైపు చూసి నవ్వుతోంది.

నేను నవ్వలేదు.

నన్ను సీరియస్‌గా చూసి తలవంచుకుని వెళ్లిపోయింది. ఆ అమ్మాయి నన్నలా సీరియస్‌గా చూస్తూ వెళ్లిపోయినందుకు నాకేం కోపం రాలేదు. జాలివేసిందంతే.

అసలీ వయసులో కలిగేది నిజమైన ప్రేమకానే కాదు. కేవలం ఆకర్షణ. ప్రేమంటే– నీకు పదిమందితో కలిసే అవకాశం ఉండి అందులో ఒకరే నచ్చితే అది 'ప్రేమ!' ఎదుటి మనిషి గురించి 'పూర్తిగా' తెలుసుకున్నాక కూడా అపుడూ వాళ్లమీద కలిగే యిష్టమే ప్రేమ!! ఇదికాదు'' అని చెబుదామని మనసులో అనుకున్నాను.

కానీ పైకి చెప్పలేదు.

గర్భగుడి ముందు చాలామంది గుమిగూడి ఉండటంతో అటువైపు చూశాను.

దేవుణ్ణి చూడాలన్న తొందరలో అందరూ ఒకర్నొకరు తోసుకుంటూ, కాళ్లు తొక్కుకుంటూ ఉన్నారు. నాకు సినిమాహాళ్ల ముందు టికెట్లకోసం ఉండే క్యూ గుర్తొచ్చింది. అక్కడో పోలీసు ఉంటాడు కర్రచేత పట్టుకుని. అందువల్ల అందరూ లైన్లో వస్తుంటారు. ఇప్పుడు ఇక్కడ పోలీసులెవరూలేరు. అందుకే అలవాటయిన జనం ఆ పద్ధతిని అంత తొందరగా మరిచిపోలేకపోతున్నారు.

కాసేపటికి ఎవరో ఓ పెద్దమనిషి సర్దిచెబుతుండటంతో అందరూ అదే మంచిదన్న నిర్ణయానికి వచ్చి లైన్లో నిలబడుతున్నారు. ఆ తోపులాటలో సరిగ్గా కనిపించలేదుగానీ ఇపుడు బాగా తెలుస్తుంది– వాళ్లల్లో మా ఎదురింటి పద్మ కూడా ఉంది దణ్ణంపెడుతూ–

పద్మ దణ్ణంపెట్టడం చూస్తే నాకు విచిత్రం అన్పించింది. ఆమెకు ఇరవై ఎనిమిదేళ్లుంటాయేమో. చాలా అందంగా ఉంటుంది. ఆమె భర్త ఇన్‌కంటాక్స్ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ర్యాంక్‌లో పనిజేస్తుంటాడు. అతడూ అందంగానే ఉంటాడు. వారికిద్దరు పిల్లలు. ఆమె ఏదడిగినా కాదనకుండా తెచ్చిస్తాడు. ఆమెకు అన్నివిధాలా సహకరిస్తాడు.

అయితే– తనభర్త ఎపుడైనా ఆఫీసు పనిమీద వేరే ఊరు వెళ్తే ఈమె వేరెవరినో రహస్యంగా కలుసుకుంటుందట. కొన్నిసార్లు అతనికి ఫోన్‌చేసి యింటికే రప్పించుకుంటుందట. మా రూముగల్లాయిన, ఆయన భార్య మాట్లాడుకుంటుంటే విన్నాను.

నిజంగా పద్మను చూసిన వాళ్లెవరైనా ఆమె అలాటిదని చెప్పినా నమ్మరు. అంత సంప్రదాయంగానూ, ఒద్దికగానూ ఉంటుందావిడ. ఆమెను మొదటిసారి చూసినపుడు ఎందుకో ఆమె మీద నాకు చాలా మంచి భావన కలిగింది. అందుకే ఆమె గురించిన విషయాలు నేను చాలావిన్నా నమ్మలేదు.

ఓ రోజు–

ఆఫీసునుండి వస్తుంటే చాలా తలనొప్పిగా అనిపించింది. టీ తాగడంకోసం హోటల్‌లోకెళ్లి రోడ్డుమీద వస్తూపోయే వాహనాల్నీ జనాల్నీ చూస్తూ కూర్చున్నాను. కాసేపటికి ఆటోలో– ఎవరో ఒకస్త్రీ నవ్వుతుంది. ఆమె పక్కనున్నతను ఆమె భుజంమీద చేయివేసి తనకి హత్తుకుంటున్నాడు. ఆమె అతనికి దగ్గరగా ఒదిగిపోయింది. కనిపించిన ఆ ఒక్కక్షణంలోనూ

ఆమెవరో గుర్తుపట్టగలిగాను. ఆమె పద్మ. పక్కన ఉన్నది ఆమె భర్తకాదు వేరెవరో.

ఆమె భర్త ఆరోజు ఉదయాన్నే వేరే ఊరికెళ్లాడు. రెండ్రోజుల తర్వాతగానీ రాడు.

పద్మ ఇపుడు దేవుడికి దణ్ణంపెట్టి ఏమని కోరుకుంటుంది? తన పసుపుకుంకుమలు కలకాలం నిలవాలనా? నాకు నవ్వొచ్చింది. భర్త గురించి అంతగా ఆలోచించే ఆవిడ వేరెవర్నో ఎందుకు కోరుకుంటుంది?

లేక తన ప్రియుణ్ణి కలుసుకుంటున్నానన్న విషయం తన భర్తకు తెలియకుండా చెయ్యిస్వామీ అనా? లేక- తన పసుపుకుంకుమలు పదికాలాలూ నిలవాలంటూనే, తమ రహస్య సంగమం గురించి తమ భర్తకు తెలియకూడదనా? బహుశా ఇదే అయ్యుంటుంది.

ఎందుకంటే- తన పసుపు కుంకుమలు నిలవాలనుకోవడం భర్తమీద ప్రేమతో కాదు. తన సెక్యూరిటీ కోసం. సమాజంలో తానూ అందరిలా రాణిలా బ్రతకడం కోసం. అతడు తన అవసరాలు తీర్చడం కోసం. అంతే! భర్త గురించి ఆమెకు పూర్తిగా తెలుసు. అతని అలవాట్లు, అభిప్రాయాలూ, అభిరుచులూ. ఇపుడవన్నీ ఆమెకు పాతగా అన్పిస్తున్నాయి. ఇపుడామెకు 'కొత్త' కావాలి.

ఇక ప్రియుడి గురించైతే- అతడికి ఆమెపట్ల బాధ్యతలేమీలేవు. అందుకే ఉన్న కొద్దిసేపూ తనకు వీలయినంతవరకూ ఆమెను తృప్తిపరుస్తాడు. తన పాత్రను ఆమెచేత మెప్పిస్తాడు. ఆ ఆనందానికి ఆమె పరవశించిపోతుంది. భర్త దగ్గర దొరకనిదేదో ఆ కొద్దిసేపట్లో అతని దగ్గర దొరుకుతుందనుకుంటుంది. ఒక స్త్రీ అలా పరాయి మగాడి 'రుచి' ఒకసారి మరిగితే దాన్ని మానుకోవడం చాలా కష్టం. అందుకే ఆడది చేసుకున్నంత 'అందంగా ఆత్మవంచన' మగాడు చేసుకోలేడు. నా ఊహ కరెక్టయితే ఆమె ఒక పక్క తన భర్తను పదికాలాల పాటూ కాపాడమంటూనే, రహస్య సంబంధం గురించి అతనికి తెలియకుండా ఉండాలని కోరుకుని ఉంటుంది.

అయితే, నాకర్థంకాని విషయం ఒక్కటే- పద్మ అతనిలో ఏం చూసి మెచ్చిందని? అందం చూశా అంటే అతడేం అందగాడు కాదు. డబ్బుచూశా అంటే అతడేదో ఆఫీసులో క్లర్కు. అంటే... ఆడది పక్కరుచులు మరగడానికి కారణం అంటూ ఒకటి ఉండవలసిన అవసరం లేదన్నమాట. పెళ్లవక ముందయితే కొన్ని భయాలుంటాయి. పవిత్రత గురించీ, పనిజరిగాక శారీరకంగా జరిగే మార్పుల గురించీ. పెళ్లయ్యాక పాతివ్రత్యాలూ, పాత చింతకాయపచ్చళ్ళూ ఉండవు. అందుకే ఎవరిమీదైనా 'నమ్మకం' కలిగితే చాలు వాళ్లకి తమని ఆనందంగా అర్పించుకుంటారన్నమాట.

ఏ భయమూ లేనపుడు ఏం చేసినా తప్పేముంది- అనేదేనేమో వీళ్లధీమా. రెండ్రోజుల తర్వాత పద్మ భర్త క్యాంపు నుంచి రాగానే ఆమె అతనికి కొసరి కొసరి వడ్డిస్తూ... అతను తింటుంటే... ఎదురుగా ఎడమ మోకాలుమీద గడ్డం ఆన్చి అ..మా..య..కం..గా కూర్చుని చూస్తూ.. అతను ఊళ్లో లేనపుడు జరిగిన విశేషాలన్నీ పూసగుచ్చినట్టు చెబుతుందేమో (తన విషయం తప్ప).

ఆలోచించేకొద్దీ నాకు జాలేసింది. ఆమె భర్తమీద కాదు ఆమె మీదే. ఇపుడామె 'నిజంగా' ఎవర్ని మోసం చేస్తున్నట్టు? ఎన్ని రోజులు ఇలాటి దాగుడు మూతలు? ఒకవేళ రేపెప్పుడయినా ఆమె భర్తకీవిషయం తెలిసి నిలదీస్తే ఏమంటుంది?

''ఓం రామాయ రామభద్రాయ రామచంద్రాయ నమః

రఘునాథాయ నాథాయ సీతాయాః

పతయేనమః...'' దూరంగా మైకునించి శ్లోకం మంద్రంగా విన్పిస్తుంది.

తలతిప్పి చూస్తే ముసలివాళ్లంతా చేరి భజన చేస్తున్నారు.

గుడిలో ప్రశాంతతకోసం వచ్చిన నాకు ఇంకా అక్కడే ఉంటే తలనొప్పి వస్తుందని కాళ్లకు చెప్పులు వేసుకుని పదడుగులు వేశాను. గుడి వెనుకవైపు భాగం అది. అక్కడంతా గడ్డి పెరిగి చిత్తడి చిత్తడిగా ఉంటుంది. పెద్దగా జనసంచారం ఉండదు.

ఎవరో గుసగుస మాట్లాడుకుంటున్న శబ్దానికి తల తిప్పి చూశాను. చీకట్లో రెండు శరీరాలు నిలబడే ఒకటిగా అవడానికి ప్రయత్నిస్తున్నాయి. అలికిడికి ఇంకా అటువైపు చీకట్లోకి జరిగాయి.

నేను బయటికి వచ్చేశాను.

నాకెవ్వరిమీదా కోపం రావడంలేదు- కానీ ఏదో బాధగా ఉంది.

ఇదంతా మామూలేనా? పార్కుల్లో.. కాలేజ్ క్యాంపసుల్లో.. సినిమా హాళ్లల్లో.. ఇవన్నీ చాలక చివరికి గుళ్లల్లో కూడానా? ఆలోచనలతో తల బరువెక్కుతుంటే ప్యాంటు జేబుల్లో చేతులు ఉంచుకుని నెమ్మదిగా బయటికి నడిచాను.

ఆరోజు రాత్రి నిద్రలో ఓ కలవచ్చింది.

పద్మను నేను ముద్దుపెట్టుకుంటున్నట్టూ, గుడిలో పూజారి పదహారేళ్ల అమ్మాయి భుజంమీద చెయ్యేసి నిమురుతున్నట్టూ, ఆడాళ్లంతా చీరల్లో కొట్టుకు పోతున్నట్టూ, పద్మభర్త చేతిలో బ్యానర్ పట్టుకుని అరుస్తున్నట్టూ.. ''నైతిక విలువల్ని కాపాడాలి'' అని.

★

## గేటులకే గేటు



కంప్యూటర్లు, ఇంటర్నెట్‌లూ మనకి కొత్తేంకాదు. ఇప్పుడు చదువుకున్న ప్రతివారూ నేర్చేసుకుంటున్నారు. అది గేటుకాదు. కానీ ఓ రెండేళ్ల బాబు డైరెక్ట్‌గా కంప్యూటర్‌తో ఆడేసుకుంటున్నాడంటే గేటు కాదా మరి! ఇండియాలోని ఫ్యామిలీ బ్యాంకాక్ వెళ్లి స్థిరపడ్డారట. వాళ్ల రెండేళ్ల బాబు అజయ్ ఆటబొమ్మలతో ఆడుకున్నట్టు కంప్యూటర్‌ని ఆన్‌చేయడం, ఇంటర్నెట్‌లో మాట్లాడ్డం, మౌస్‌ని అతి సునాయాశంగా కదపడం, ఇ-మెయిల్, గ్రాఫిక్స్ అన్నీ సొంతంగా చేసి పారేస్తున్నాడట. ఆ బాబు తండ్రి ఆఫీసులో కూర్చుని ఇలా చేస్తుంటే అందరూ ఆశ్చర్యంతో మెచ్చుకుంటున్నారట. ఇది గమనించిన థామ్ మైక్రోసాఫ్ట్‌వేర్ వారు 2000 సంవత్సరంకుగాను మోడల్‌గా ఈ అబ్బాయిని ఎంచుకున్నారట. ఖచ్చితంగా ఈ బాబు బిల్‌గేట్స్ కంటే పేరు తెచ్చుకుంటాడని అక్కడి శాస్త్రవేత్తలు అంటున్నారట. శభాష్!

## చాక్లెట్స్ ఎగ్జిబిషన్

చాక్లెట్స్ అంటే ఇష్టపడని చిన్నపిల్లలుండరు. రకరకాల చాక్లెట్స్ తయారుచేసి పసిపిల్లలను ఆకట్టుకునే ఓ పెద్ద కంపెనీ, ఇటీవల న్యూయార్క్ నగరంలో చాక్లెట్స్‌తో దుస్తులను తయారుచేసి, ఓ ఎగ్జిబిషన్‌ని పెట్టారట. గత వారంలో మొదలైన ఈ ఎగ్జిబిషన్ పిల్లల్నే కాదండోయ్, పెద్దవాళ్లను సైతం ఇట్టే ఆకట్టుకుంటోందట. కొన్ని వందలమంది వంటగాళ్లను, మంచి నిపుణులను పెట్టి ఫ్రెంచ్ డిజైన్స్‌లోనే కాక రోజ్, జీన్స్ లాంటి దుస్తులని తయారుచేశారుట. వీటిని కరిగిపోకుండా కాపాడ్డం చాలా కష్టమట. అక్కడి ప్రముఖ నటి 'కేతలీన్' పిల్లల పట్ల, పిల్లల ఆరోగ్యం పట్ల వాళ్లను ఆకర్షించేందుకే ఇలా ప్రదర్శన జరిపామని చెప్పారట.

-రాజీ

